క్లుప్తంగా

టాస్క్‌ఫోర్స్ దాడుల్లో గుట్కా ప్యాకెట్ల పట్టివేత

కోస్గి: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న ఓ కిరాణ దుకాణంలో జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందం దాడులు చేయగా నిషేధిత గుట్కా, జర్దా ప్యాకెట్లు పట్టుబడ్డాయి. దుకాణంలో నిషేధిత గుట్కా విక్రయిస్తున్నారనే పక్కా సమాచారంతో మంగళవారం దాడిచేసి రూ.9700 విలువైన గుట్కా, జర్దా ప్యాకెట్లు పట్టుకున్నారు. పట్టుబడిన వాటిని స్వాధీనం చేసుకొని యజమాని వినయ్‌కుమార్‌పై కేసునమోదు చేసి దర్యాప్తుచేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ చందర్‌నాయక్ తెలిపారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం



మరికల్: పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కరమని సీడీపీఓ సరోజిని అన్నారు. మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ మేరకు.. ఆమె మాట్లాడుతూ బాలింతలు బిడ్డకు పట్టించే తల్లిపాల విశిష్టత గురించి వివరించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యదర్శి శ్యాంసుందర్, సూపర్‌వైజర్ మహేశ్వరి, భారతమ్మ, బాలమణి, శైలజ, హైమావతి, చంద్రకళ, సుమిత్ర, లక్ష్మి, బాలమ్మ, పుష్ప పాల్గొన్నారు.

పీఆర్టీయూ మండల అధ్యక్షుడిగా బాల్‌రాం

మాగనూర్: పీఆర్టీయూటీఎస్ మండల అధ్యక్షుడిగా బాల్‌రాం ఎన్నికయ్యారు. గతంలో ఉన్న అధ్యక్షుడు నరేందర్ ఇటీవల పదోన్నతిలో భాగంగా కృష్ణా మండలానికి పోస్టింగ్ పొందడంతో మండల అధ్యక్షుడిగా బాల్‌రాం బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం బాల్‌రాంను శాలువాతో సన్మానం చేశారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి తిమ్మన్న, కార్యదర్శి నర్సింహారెడ్డి, ఉపాధ్యాయులు శంకరచారి, లక్ష్మి, పావని, వెంకటయ్య, రాజునాయక్, చంద్రశేఖర్, ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేయాలి



ఆత్మకూర్: మండలంలోని ఆరేపల్లి ప్రాథమిక పాఠశాలలో ఐదేళ్లుగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు భాస్కర్‌సింగ్, సంతోషి, శ్రీనివాసులు, రాఘవేందర్‌ను ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో విండో అధ్యక్షుడు లక్ష్మీకాంత్‌రెడ్డి, కోటేష్, నాగన్న, రాంచంద్రయ్య, గంగాధర్, సురేందర్, దేవేందర్, బాలయ్య, శ్రీనివాస్, గోవర్దన్, మహమ్మద్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

గుంటిపల్లిలో ఈఎల్‌టీఏ ఆధ్వర్యంలో..

గుంటిపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ వనపర్తి జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లిష్ అధ్యాపకులుగా పదోన్నతి పొందిన అమరచింత, ఆత్మకూర్, మదనాపురం మండలాల ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ భాస్కర్‌సింగ్, జీహెచ్‌ఎం విష్ణువర్ధన్‌రెడ్డి, సతీష్, రమేష్, సభాశబనమ్, పాజీయ, వగ్గు ఉమాశంకర్ తదితరులు ఉన్నారు.

పెబ్బేరు రూరల్: మండల కేంద్రంలోని ఎమ్మార్సీ ప్రాథమిక పాఠశాల నుంచి బదిలీ అయిన పాఠశాల ఉపాధ్యాయులకు మంగళవారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. పాఠశాలకు నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులు సుమతి, నర్సమ్మ, సుదర్శన్‌ను ఉపాధ్యాయ బృందం సన్మానించారు.

బాధిత కుటుంబాలను ఆదుకోవాలి..

దామరగిద్ద/మద్దూరు: దామరగిద్ద మండలంలోని మొగులమడ్క గ్రామస్తులైన కుర్వ వెంకటప్ప, కుర్వ మొగులప్ప, పాపరాజ్ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి, మాస్‌లైన్ నాయకులు కొండనర్సింహులు, రైతు సంఘం నాయకులు తాయప్ప మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పొట్ట చేత పట్టుకొని మహారాష్ట్రలో బతుకు దెరువుకు వెళ్లారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వీరితోపాటు మరో ముగ్గురు తీవ్రంగా గాయాలపాలయ్యారు. వీరికి తెలంగాణ ప్రభుత్వం చనిపోయిన కుటుంబాలకు రూ. 20లక్షలు, గాయపడిన వారికి రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా అందజేయాలని డిమాండ్ చేశారు. అలాగే దామరగిద్దలోని మొగల్‌మడ్క గ్రామానికి చెందిన ముగ్గురు కుర్వ వెంకటప్ప, కుర్వ మొగులప్ప, పాపరాజ్ మృతుల పార్థివ దేహాలకు స్థానిక కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కుంభం శివకుమార్‌రెడ్డి మంగళవారం నివాళులర్పించారు. ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి గోపాల్ అన్నారు. మహేష్, అంజిలయ్యగౌడ్, రామకృష్ణ పాల్గొన్నారు.





నారాయణ పేటలో..



మరికల్‌లో ..



ముడుమాల్‌లో ..

జయశంకర్ ఆశయాలు సాధిద్దాం



జాజాపూర్‌లో చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

నారాయణపేట: తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ గొప్ప దార్శనికుడని బీఆర్‌ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు విజయ్‌సాగర్ అన్నారు. మంగళవారం జిల్లా కార్యాలయంలో జయశంకర్ సార్ జయంతి సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్ర సాధనకు కృషిచేసిన మహనీయుడని అన్నారు. కౌన్సిలర్ గురు లింగప్ప, చెన్నారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రాంరెడ్డి, సురేందర్‌రెడ్డి, మల్‌రెడ్డి, ఏంకే హన్మంతు, దేవరాజ్, పుడూరు శ్రీనివాస్, కొల్లు నరేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట రూరల్: తెలంగాణ సిద్ధాంత కర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని మండలంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ, తహసీల్దార్, విద్యాశాఖ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సంబంధిత అధికారులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన చేసిన కృషిని గుర్తుచేసుకున్నారు.

– అదేవిధంగా స్థానిక సీఎస్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ, శ్రీసాయి, ఎస్‌వీఎస్ జూనియర్ కళాశాలతో పాటు జాజాపూర్, కోటకొండ, కొల్లంపల్లి, బొమ్మన్‌పాడు జెడ్పీహైస్కూల్, పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు.

మక్తల్: తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను కొనసాగించాలని బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రొఫెసర్ జయశంకర్ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం నిరంతరం కృషి చేసి దశానిర్దేశాన్ని చూపిన మేధావి అని అలాంటి మహనీయుల అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని కోరారు. ఫైనాన్స్ మాజీ డైరెక్టర్ ఎండీ సలీం, బీఆర్‌ఎస్ నాయకుడు శ్రీనివాస్‌గుప్తా, జుట్లశంకర్, సాగర్, అన్వర్, శివారెడ్డి, ఈశ్వర్, నర్సింహారెడ్డి, సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

మరికల్: తెలంగాణ ఉద్యమ కర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని అఖిలపక్షం నాయకులు, అధికారులు మంగళవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయలతోపాటు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలతోపాటు పస్పుల, ఎలిగండ్ల, మారికల్, మాధవరం, తీలేర్ తదితర గ్రామాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎంపీడీఓ పావని, బాలకృష్ణారెడ్డి, జయమ్మ, శ్రీరాం, లింగంగౌడ్, బాబురావు, శ్రీశైలం, సుధాకర్‌రెడ్డి, చిన్నబాలు పాల్గొన్నారు.

కృష్ణా: జయశంకర్ సేవలు మరువలేనివని ఉపాధ్యాయులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ముడుమాల్ ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నిజాముద్దీన్, శేఖర్ పాల్గొన్నారు.

ధన్వాడ: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. ప్రిన్సిపాల్ అబ్దుల్ ముజిబ్ మాట్లాడుతూ.. జయశంకర్ సార్ ఎనలేని కృషిచేశారని కొనియాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మద్దూరు: తెలంగాణ ఉద్యమ నాయకుడు జయశంకర్ జయంతిని మంగళవారం మండలంలోని రెనివట్ల ఉన్నత పాఠశాల, మోమినాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణ, తహసీల్దార్, ఎంపీడీఓ, తదితర కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఆయన తెలంగాణ ఏర్పాటుకోసం చేసిన కృషిని పలువురు కొనియాడారు. కార్యక్రమంలో ఆయా కార్యాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూరు: ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం, వల్లపల్లి ప్రాథమిక పాఠశాల తదితర గ్రామాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి జీవరత్నం, తహసీల్దార్ కల్యాణి, ఎంపీడీఓ ధనుంజయ్యగౌడ్, ఆర్‌ఐ శ్రావణ్‌కుమార్, రాఘవేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ హన్మంతు పాల్గొన్నారు.

నర్వ: తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ జయశంకర్ అని హెచ్‌ఎం వెంకటేష్ అన్నారు. మంగళవారం కుమార్ లింగంపల్లి ప్రాథమిక పాఠశాలలో జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. విష్ణువర్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయులు అఖిల్, పంచాయతీ కార్యదర్శి రంజిత్‌కుమార్, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ధన్వాడలో..



ఊట్కూరులో..



మోమినాపూర్‌లో..

విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించాలి..

మరికల్: ఉపాధ్యాయులు విద్యార్థులకు అందించే బోధన విద్యా ప్రమాణాలతో కూడిన విధంగా ఉండాలని కాంప్లెక్స్ హెచ్‌ఎం బాలనారాయణ అన్నారు. మంగళవారం మండలంలోని కన్మనూర్ ప్రాథమిక పాఠశాలలో కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల నుంచి ఆశించిన మేరా అభ్యసన ఫలితాలను సాధించేలా కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నాగరత్నమ్మ, సుధీర్, వినోద్, సురేష్, కిషోర్, జ్ఞానేశ్వర్, అరుణ, శివకుమార్ పాల్గొన్నారు.



విద్యార్థులచే చదివిస్తున్న కాంప్లెక్స్ హెచ్‌ఎం బాలనారాయణ

కరపత్రాల పంపిణీ



మద్దూరు: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని దోరేపల్లి, అప్పిరెడ్డిపల్లి, అచ్చంపల్లి గ్రామాల్లో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ మేరకు.. నాయకులు యాదగిరి, కొండ నర్సింహులు, వెంకట్‌రాములు మాట్లాడుతూ.. అర్హులైన వారికి రేషన్‌కార్డు, వృద్ధులకు రూ.4016 పింఛన్లు, రైతు భరోసా రూ.15వేలు రైతులకు చెల్లింపులు, వ్యవసాయ కార్మికులకు రూ.12వేలు చెల్లింపులు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 8న కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాలో పాల్గొనాలని ఈ కరపత్రాలను అందజేసినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో హన్మప్ప, మొగులప్ప, తదితరులు పాల్గొన్నారు.

కోస్గి: ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని సీపీఐ (ఎంఎల్) జిల్లా నాయకులు యాదగిరి, రాము, నర్సింహులు డిమాండ్ చేశారు. మంగళవారం గుండుమాల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్ రాములు, ఊషప్ప, కొండన్న, కిష్టప్ప, రాములు, వెంకటయ్య, నరేష్, జగ్గన్న పాల్గొన్నారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి



బాధితులతో మాట్లాడుతున్న శంకరోళ్ల రవికుమార్

మక్తల్: వినాయక విగ్రహాలను ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని, అదేవిధంగా ప్రోత్సహించిన వారిపై కేసులు నమోదు చేయాలని ఓబీసీ బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శంకరోళ్ల రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని విగ్రహాలను తయారు చేసే షెడ్డు వద్ద యాజమానులతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. దాదాపు రూ. 10లక్షల వరకు ఆస్తి నష్టమైనట్లు వారు తెలియజేశారు. విగ్రహాలను ధ్వంసం చేయడంపై దుండగులను కఠినంగా శిక్షించాలని, పట్టణంలో ఇలాంటి సంఘటనకు ప్రోత్సహించిన వారిపై కేసు నమోదు చేయాలని కోరారు. అలాగే మాగనూర్‌లోని దివ్యాంగురాలైన వడ్డే వెంకటమ్మ ఇంట్లో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో మంగళవారం ఇల్లు కాలిపోయింది. దాదాపు లక్షన్నర నగదు, నిత్యవసర వస్తువులు కాలిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న ఆయన అక్కడికి చేరుకుని బాధిత కుటుంబాలను పరామర్శించారు. ప్రభుత్వం వారిని ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యుడు కనకరాజు, బీజేవైఎం నాయకుడు మంజునాథ్, సతీష్‌రెడ్డి, వినోద్, చంద్రశేఖర్‌రెడ్డి, భీమేష్, కిష్టప్ప తదిరులు పాల్గొన్నారు.

'పేట'లో ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్య వైఖరి



కంట్రోలర్ పాయింట్‌లో డీఎం, సీఐతో ప్రయాణికుల వాగ్వాదం

నారాయణపేట రూరల్: ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడంతోపాటు బస్సు సర్వీసులను సమయానుకూలంగా అందుబాటులో ఉంచుతామని ఆర్టీసీ రవాణా సంస్థ చేస్తున్న ప్రకటనలు.. ఇస్తున్న హామీలు క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు. డిపో స్థాయిలో ఉండే అధికారుల నిర్లక్ష్య వైఖరితో ఇటు కార్మికులు, అటు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న సంఘటనలు మంగళవారం నారాయణపేట డిపో పరిధిలో చోటుచేసుకున్నాయి. వివరాలు ఇలా.. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నుంచి ఉదయం 10.40 గంటలకు మక్తల్ వైపు వెళ్లాల్సిన ఆర్డినరీ సర్వీసును డ్రైవర్, కండక్టర్లు సరైన సమయానికి ప్రయాణికులను ఎక్కించుకొని తీసుకువెళ్లారు. అయితే బస్టాండులో ఉన్న సీఐ అలివేలమ్మ కండక్టర్ సుగుణకు ఫోన్ చేసి మీరు నాకు చెప్పకుండా ఎలా వెళ్తారు.. ఇద్దరికి మెమో ఇస్తానని హెచ్చరించారు. దీంతో ఖంగుతిన్న డ్రైవర్ అంబేడ్కర్ చౌరస్తా నుంచి బస్సును బస్టాండ్‌కు తిరిగి తీసుకువచ్చాడు. అక్కడ వారితో సీఐ వాగ్వాదం పెట్టుకుని ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రయాణికులు తమ సమయం వృథా అవుతుందని, ఎందుకు ఇలా ప్రవర్తిస్తున్నారని సీఐని ప్రశ్నించినా స్పందించలేదని తెలుస్తోంది. అక్కడే ఉన్న ఓ ప్రయాణికుడు డీఎం లక్ష్మిసుధకు ఫోన్ చేయగా వెంటనే బస్టాండ్‌కు వచ్చి సీఐపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే కొందరు ప్రయాణికులు వేరే బస్సు ఎక్కి వెళ్లగా.. మరికొందరు బయటకు వెళ్లి ప్రైవేటు వాహనాలను ఆశ్రయించారు.

– మరో ఘటనలో హైదరాబాద్ నుంచి సుర్‌పూర్ వెళ్తున్న కర్ణాటక ఆర్టీసీ బస్సును పేట డిపో అధికారులు పర్మిట్ కాగితాలు లేవనే సాకుతో మధ్యలో ఆపేసి ప్రయాణికులను ఇబ్బంది పెట్టారు. వాస్తవంగా అంతర్రాష్ట్ర సర్వీసులు అనుమతి ఉంటేనే ఇతర రాష్ట్రంలోకి రావాల్సి ఉంటుంది. అయితే ఈ సాకుతో మంగళవారం మధ్యాహ్నం 12.30 గంటలకు ఆ బస్సును డిపోలో పెట్టించడంతో సదరు కర్ణాటక డ్రైవర్, కండక్టర్‌తో వాగ్వాదానికి దిగారు. అందులోని ప్రయాణికులు సైతం పేట డిపో అధికారుల తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. ఏదేమైనా అధికారుల సమన్వయలోపం, నిర్లక్ష్య వైఖరి కారణంగా ఇటు ప్రయాణికులు, అటు కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. దీనిపై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

స్వచ్ఛదనం-పచ్చదనం అందరి బాధ్యత



ధన్వాడలో పారిశుద్ధ్య పనులు పరిశీలిస్తున్న డీపీఓ సుధాకర్‌రెడ్డి



నిలువురాళ్ల ప్రాంతాన్ని పరిశీలిస్తున్న శిక్షణ కలెక్టర్

ధన్వాడ: ఖాళీ ప్రదేశాల్లో చెత్త వేస్తే రూ.500 జరిమానా విధించాలని గ్రామ పంచాయతీ సిబ్బందిని జిల్లా పంచాయతీశాఖ అధికారి సుధాకర్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో పర్యటించారు. ముఖ్యంగా వర్షాకాలం సీజన్‌లో వ్యాధులు ప్రబలకుండా తాగునీరు కలుషితం కాకూడదని ట్యాంకుల వద్ద పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సాయిప్రకాష్, ఎంపీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రావు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కృష్ణా: గ్రామాల్లోని వీధులు, డ్రెయినేజీలు పరిశుభ్రంగా ఉంచాలని, వర్షాకాలంలో అంటు రోగాలు ప్రబలకుండగా తగిన చర్యలు తీసుకోవాలని శిక్షణ కలెక్టర్ గరిమానరు అన్నారు. మంగళవారం మండలంలోని ముడుమాల్‌లో వీధులను ఆమె ఎంపీడీఓ జానయ్యతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లో నాటిన మొక్కల సంరక్షణ చర్యలు చేపట్టి పచ్చదనంగా మార్చాలని, పరిశుభ్రతతో స్వచ్ఛ గ్రామాలుగా మార్చేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, యువకులు బాధ్యతగా పని చేయాలన్నారు. అనంతరం నది ఒడ్డున ఉన్న యాదవేంద్రస్వామి ఆలయ ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. అంతకు ముందు గ్రామంలోని చరిత్రాత్మకమైన నిలువురాళ్ల ప్రాంతాన్ని ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ చక్రపాణి, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మక్తల్: ప్రతి గ్రామంలో స్వచ్ఛతతోపాటు పచ్చదనం కూడా పెంచుకోవాలని ఎంపీడీఓ రమేష్ అన్నారు. మంగళవారం స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని చిట్యాల, ఖానాపూర్, కర్ని తదితర గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని పరిశీలించారు. ముఖ్యంగా వర్షాకాలం సీజన్‌లో వ్యాధులు ప్రబలకుండా తాగునీరు కలుషితం కాకూడదని ట్యాంకుల వద్ద పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ రహిమాత్‌ద్దిన్, ఏపీఓ శ్రీనివాస్, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

కేజీవీబీ పాఠశాలలో పారిశుద్ధ్య పనులు

ఊట్కూరు: స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం పులిమామిడిలోని కేజీవీబీ పాఠశాలలో వైద్యసిబ్బంది పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఈ మేరకు.. దోమల నివారణకు కేజీవీబీ భవనంలో దోమల నివారణ మందులను పిచికారి చేశారు. అనంతరం విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కేజీవీబీ స్పెషల్ ఆఫీసర్ లక్ష్మి, వైద్యసిబ్బంది సురేష్, శంకర్, ఉగ్గప్ప తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

మాగనూర్: మండలం కేంద్రంలోని జెడ్పీపరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ట్రైని కలెక్టర్ గరిమానరు చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎం మురళీధర్‌రెడ్డి, ఉపాధ్యాయులు వెంకట్‌స్వామి, కళావతి, ఎంపీఓ విజలక్ష్మి, ఏపీఓ హర్షవర్ధన్, కార్యదర్శి తిమ్మప్ప, సీఆర్‌పీ కృష్ణయ్య పాల్గొన్నారు.



మక్తల్‌లో..



ఊట్కూరులో..

విద్యార్థులు సైక్లింగ్ పోటీల్లో రాణించాలి



పోటీలను ప్రారంభిస్తున్న గోపాలం

మరికల్: గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన విద్యార్థులు సైక్లింగ్ పోటీల్లో రాణించేందుకు కృషి చేయాలని జిల్లా సైక్లింగ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గోపాలం అన్నారు. మంగళవారం కన్మనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 14, 17ఏళ్ల లోపు బాల బాలికలకు రెండు కిలోమీటర్ల స్పీడ్ సైక్లింగ్ పోటీలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. సైకిల్ తొక్కడంతో సంపూర్ణ ఆరోగ్యం, మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం, జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. ముఖ్యంగా గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడం కోసమే తమ అసోసియేషన్ కృషిచేస్తుందని తెలిపారు. అనంతరనం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎం బాలనారాయణ, ప్రత్యేక అధికారి మురళిధర్‌గౌడ్, కార్యదర్శి రమేష్, నర్సింహులు, చంద్రశేఖర్, గోపాల్‌రెడ్డి, హన్మంతు, సుహాసిని, కళావతి, సుమలత, పవన్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వ్యాపారం ముసుగులో చోరీ

మరికల్: మండల కేంద్రంలోని పూసల్‌పహాడ్‌లో ప్లాస్టిక్ వ్యాపారం ముసుగులో కొందరు మహిళలు చోరీకి పాల్పడ్డారు. మంగళవారం గ్రామంలో ప్లాస్టిక్ కవర్లు ఎరుకుంటు వచ్చిన కొందరు మహిళలు ఇంటింటికీ తిరిగి కాగితాలు ఎరుకుంటున్నారు. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన మాధవరం వెంకటయ్య ఇంటి తాళంవేసి వ్యసాయ పనులకు వెళ్లాడు. తాళం విరగొట్టి ఇంట్లో ఉన్న డ్రమ్‌లు, డ్యాకిమెంట్లు ఉన్న ఇనుపపెట్టెతోపాటు ఇతర ప్లాస్టిక్ డబ్బాలు ఎత్తుకెళ్లారు. సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా విలువైన వస్తువులు చోరీకి గురికావడంతో ప్లాస్టిక్ కాగితాలు ఎరుకునే మహిళలపై అనుమానం రావడంతో మరికల్‌లో ఉంటున్న వీరి గుడిసేల వద్దకు వచ్చి చూడగా డాక్యుమెంట్లు ఉన్నా ఇనుప పెట్టెతోపాటు ఇతర ప్లాస్టిక్ వస్తువులు లభ్యమయ్యాయి. ఈ విషయంపై స్పందించిన ఎస్‌ఐ మురళి విచారణచేసి కేసు నమోదు చేస్తామన్నారు.

డాక్టరేట్ పొందిన టీచర్‌కు సన్మానం



నారాయణపేట రూరల్: మండలంలోని కొల్లంపల్లి జెడ్పీస్కూల్‌లో తెలుగు ఉపాధ్యాయుడు జంగం శ్రీహరి ఇటీవల తెలంగాణ కావ్యాలు – ఒక పరిశీలన అనే అంశంపై చేసిన పరిశోధనకు ఉస్మానియా యూనివర్సిటీ ద్వారా డాక్టరేట్ పొందారు. ఈ మేరకు పట్టణంలోని ప్రభుత్వ గ్రౌండ్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన కాంప్లెక్స్ సమావేశంలో ఆయనను తెలుగు టీచర్లు శాలువా, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ.. మరుగున పడుతున్న తెలుగుకు పూర్వ వైభవం రావాలని, మాతృభాషను గౌరవించాలని, ప్రాథమిక విద్య మాతృభాషలో కొనసాగించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో వెంకటేశం, రుద్రసముద్రంరాములు, కరుణ, భాస్కర్, సుదర్శన్, రాజు, అబ్దుల్‌ఖాదర్, అశోక్, వాణిశ్రీ, రమాదేవి, విజయలక్ష్మి, అంజమ్మ, పరిమళ పాల్గొన్నారు.

సేవాలాల్ భవన నిర్మాణానికి భూమిపూజ



చిత్రపటాలతో ర్యాలీ చేస్తున్న గిరిజనులు

నారాయణపేట రూరల్: మండలంలోని వందర్‌గుట్టతండా జీపీలో మంగళవారం గిరిజన నాయకుల ఆధ్వర్యంలో సేవాలాల్ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ మేరకు.. బొజ్జు మహారాజ్ ముఖ్యఅతిథిగా హాజరై మారెమ్మ, జగదాంబ గుడి నిర్మాణాలకు సంబంధించి ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు సేవాలాల్, అమ్మవారి చిత్రపటాలతో గ్రామంలో శోభాయాత్ర చేపట్టారు. మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకుని ర్యాలీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా సేవాలాల్ ఆశయసాధనకు కృషిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో చంద్రశేఖర్‌నాయక్, చందర్‌నాయక్, లాలూనాయక్, కిష్యానాయక్, శంకర్‌నాయక్, వాచ్యనాయక్, గోపాల్, పాండు, లక్ష్మణ్, రాజు, లోక్యానాయక్, శ్రీనివాస్, తుకారం, వినోద్‌అనిల్, లక్ష్మి, నీలమ్మ, సుశీలమ్మ, ముత్యాలమ్మ, శాంతమ్మ పాల్గొన్నారు.